మార్చి 26 వరకు సీయూ ఈటీ (యూజీ) దరఖాస్తులు

హైదరాబాద్, ఫిబ్రవరి 28 (నమస్తే తెలంగాణ) : సీయూఈటీ (యూజీ) దరఖాస్తులను మార్చి 26 వరకు స్వీకరిస్తామని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) తెలిపింది. మూడేండ్లుగా కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, ఇతర విద్యాసంస్థల్లోని అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాలను సీయూఈటీ స్కోర్ ఆధారంగానే భర్తీ చేస్తున్నారు.

సీయూఈటీ (యూజీ) షెడ్యూల్ ఇలా..

దరఖాస్తుల స్వీకరణ	27 ఫిబ్రవరి నుంచి మార్చి 26 వరకు
ఆన్‌లైన్ ఫీజు చెల్లింపు	26 మార్చి
దరఖాస్తుల్లో తప్పుల సవరణ	28, 29 మార్చి
సిటీ ఇన్ఫర్మేషన్ స్లిప్ విడుదల	30 ఏప్రిల్
అడ్మిట్‌కార్డుల విడుదల	మే రెండో వారంలో
పరీక్షలు	మే 15 నుంచి 31 వరకు

హైదరాబాద్‌లో అమెరికన్ ప్రీస్కూల్

హైదరాబాద్, ఫిబ్రవరి 28 (నమస్తే తెలంగాణ) : వేల కోట్లు పెట్టుబడులను స్వాగతిస్తూ.. అనేకానేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు, కంపెనీలకు నెలవుగా ఉన్న హైదరాబాద్ ఇప్పుడు అమెరికన్ స్కూళ్లను ఆకర్షిస్తున్నది. ఇప్పటికే గూగుల్, అమెజాన్ వంటి సంస్థలు హైదరాబాద్‌కు తరలిరాగా, తాజాగా ఓ అమెరికన్ స్కూల్ హైదరాబాద్‌లో ఏర్పాటైంది. గచ్చిబౌలిలోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఏర్పాటుచేసిన సఫారీకిడ్ ప్రీ స్కూల్, డేకేర్ సెంటర్‌ను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని బుధవారం ప్రారంభించారు. సఫారీకిడ్ ప్రీస్కూల్‌ను 2005లో సిలికన్ వ్యాలీలో తీసుకొచ్చారు. ఆ తర్వాత అమెరికా, కెనడా వరకు విస్తరించిన ఈ స్కూల్ ఇప్పుడు మన దేశంలోని హైదరాబాద్‌లో పాఠశాలను నెలకొల్పింది. వచ్చే విద్యాసంవత్సరం వరకు దేశంలోని 10 ప్రముఖ పట్టణాల్లో ఈ స్కూల్‌ను నెలకొల్పుతామని సఫారీ కిడ్ ఇండియా చైర్మన్ జితేంద్ర కర్సన్ తెలిపారు.

తొలిరోజే 19 వేల మంది గైర్హాజరు

ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు ప్రారంభం

నిమిషం నిబంధనతో నష్టపోయిన పలువురు విద్యార్థులు

నేటి నుంచి సెకండియర్ పరీక్షలు ప్రారంభం

హైదరాబాద్, ఫిబ్రవరి 28 (నమస్తే తెలంగాణ) : ఇంటర్ వార్షిక పరీక్షల తొలిరోజే విద్యార్థులు భారీగా డుమ్మాకొట్టారు. ఏకంగా 19 వేల మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. ఇంటర్ వార్షిక పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. బుధవారం ఫస్టియర్ విద్యార్థులకు రెండోభాష పేపర్ -1 పరీక్ష నిర్వహించారు. మొత్తం 5,07,754 మంది విద్యార్థులకు 4,88,113 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. దీని లెక్కన 19, 641 (3.86శాతం) మంది విద్యార్థులు పరీక్ష రాయలేదు. మూడు సెట్ల ప్రశ్నపత్రాలను పరీక్షాకేంద్రాలకు పంపించగా, తొలిరోజు 'ఏ' సెట్ పేపర్‌ను ఎంపికచేశారు. ఇక గురువారం నుంచి సెకండియర్ పరీక్షలు ప్రారంభంకానున్నాయి.

మూడు మాల్ ప్రాక్టీస్ కేసులు

పరీక్షలు ప్రారంభమైన తొలిరోజే మూడు మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. కరీంనగర్, నిజామాబాద్, జనగామ జిల్లాల్లో ఒక్కొక్కటి చొప్పున మాల్ ప్రాక్టీస్ కేసులను అధికారులు నమోదుచేశారు. విద్యార్థులు చిట్టీలు తీసుకొచ్చి పరీక్షరాస్తుండగా, గుర్తించిన అధికారులు వారిని పరీక్షరాయనీయకుండా పంపించివేశారు.

నిమిషం నిబంధనతో..

పరీక్షలకు నిమిషం ఆలస్యమైనా అనుమతించబోమని అధికారులు ముందే హెచ్చరించారు. అయినా తొలిరోజు పలువురు విద్యార్థులు ఆలస్యంగా వచ్చి పరీక్షరాసే అవకాశం కోల్పోయారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బాలుర కళాశాల సెంటర్‌లో ఇద్దరు విద్యార్థులు ఆలస్యంగా రాగా, అధికారులు అనుమతించకపోవడంతో విద్యార్థులు వెనుదిరగాల్సి వచ్చింది. హైదరాబాద్ మహబూబియా కళాశాల పరీక్షకేంద్రంలో ఒక విద్యార్థి ట్రాఫిక్ కారణంగా ఆలస్యం కావడంతో అధికారులు పరీక్షకు అనుమతించలేదు. ధర్మపురి మండల కేంద్రంలో ఓ బాలిక 9.09 నిమిషాలకు పరీక్షకేంద్రానికి రాగా, అధికారులు వెనక్కి పంపించారు. దీంతో సదరు విద్యార్థి కన్నీటిపర్యంతమైంది. ఆలస్యంగా వచ్చిన విద్యార్థుల రోదనలు, బ్రతిమాలడాలు పలువురిని కదిలించాయి.

సెల్‌ఫోన్లను అనుమతించొద్దు : బుర్రా వెంకటేశం

ఇంటర్ పరీక్షల సందర్భంగా సెల్‌ఫోన్లను అనుమతించొద్దని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం అధికారులను ఆదేశించారు. పరీక్షలు ప్రారంభమైన సందర్భంగా హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని శ్రీచైతన్య కళాశాల పరీక్షాకేంద్రంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పరీక్షల నిర్వహణలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఎమర్జింగ్ కోర్సులకూ రాం రాం

సీఎస్ఈలో విలీనానికి జేఎన్టీయూకు దరఖాస్తులు

హైదరాబాద్, ఫిబ్రవరి 23 (నమస్తే తెలంగాణ): ఇంజినీరింగ్‌లో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ తదితర కోర్ కోర్సుల తరహాలోనే కొన్ని ఎమర్జింగ్ కోర్సులకు పలు కాలేజీలు గుడ్‌బై చెప్తున్నాయి. ఒకే విభాగంలోని అనుబంధ కోర్సుల విలీనానికి ఏఐసీటీఈ పచ్చజెండా ఊపిన నేపథ్యంలో పలు కాలేజీల ఆ దిశగా అడుగులు వేస్తున్నాయి. ఈ ఏడాది 140 ఇంజినీరింగ్ కాలేజీలు కోర్సుల విలీనం లేదా సీట్లు పెంచుకునేందుకు అనుమతివ్వాలని కోరుతూ జేఎన్టీయూకు దరఖాస్తు చేసుకున్నాయి. ఎమర్జింగ్ కోర్సులుగా పేరొందిన కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలోని ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐవోటీ), ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ), సైబర్ సెక్యూరిటీ, డాటాసైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లర్నింగ్ వంటి కోర్సులను వదిలేసి ఆయా సీట్లను సీఎస్ఈలో విలీనం చేస్తున్నాయి. దీంతో పలు కాలేజీల్లో ఆయా కోర్సుల్లో ఫస్టియర్ సీట్లు జీరో కానున్నాయి. ఒక కాలేజీలో సీఎస్ఈ ఐవోటీ కోర్సులో 60, సీఎస్ఈలో 180 సీట్లు ఉన్నాయి. ఆ కాలేజీ ఐవోటీలోని 60 సీట్లను సీఎస్ఈలో విలీనం చేసేందుకు దరఖాస్తు చేసింది. ఇందుకు అనుమతిస్తే సీఎస్ఈలో సీట్లు 240కి పెరుగుతాయి. ఐవోటీలో సీట్లు సున్నా అవుతాయి. మరో కాలేజీ ఐటీ కోర్సులో ఉన్న 90 సీట్లల్లో 60 సీట్లను సీఎస్ఈలో విలీనం చేసేందుకు దరఖాస్తు సమర్పించింది.



జీవన ప్రమాణాల పెంపునకు సైన్స్ దోహదం

నోబెల్ బహుమతి గ్రహీత డాక్టర్ గ్రెగ్



ప్రొఫెసర్ గ్రెగ్‌ను సన్మానిస్తున్న చంద్రశేఖర్, రావు

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 28 : సైన్స్ మానవ జీవన ప్రమాణాల పెంపునకు దోహదపడుతుందని నోబెల్ బహుమతి గ్రహీత, జెనెటిక్ మెడిసిన్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ గ్రెగ్ ఎల్ సెమెంజాతొ అన్నారు. ఎన్నో ఆవిష్కరణలకు బాటలు వేసిన సైన్స్‌ను కెరీర్‌గా ఎంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ గీతం డీమ్డ్ వర్సిటీలో నిర్వహించిన కార్యక్రమంలో సెమెంజాతొ మాట్లాడుతూ.. సృజనాత్మకతతో ప్రయోగాలను ఆవిష్కరించాలని చెప్పారు. శరీర కణాలు ఆక్సిజన్‌ను ఎలా అందజేస్తున్నాయో అర్థం చేసుకోవాలని.. ఆ ఆక్సిజన్ స్థాయిలను నియంత్రిస్తున్న ప్రొటీన్ హెపైక్సియా ప్రేరేపించగల కారకాన్ని కనుగొనడానికి చేపట్టిన సంచలనాత్మక పరిశోధన తనకు నోబెల్ బహుమతి తెచ్చిపెట్టిందని వివరించారు. ఈ సందర్భంగా గ్రెగ్‌ను డీఎస్‌టీ కార్యదర్శి డాక్టర్ ఎస్ చంద్రశేఖర్, గీతం అదనపు కులపతి ప్రొఫెసర్ డీఎస్ రావు సత్కరించారు. కార్యక్రమంలో ఎపిస్టెమో వికాస్ లీడర్‌షిప్ స్కూల్, కానరీ ది గ్లోబల్, డీపీఎస్ మియాపూర్, శ్రీనిధి ఇంటర్నేషనల్ స్కూల్, కీసర పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్, జెనెసిస్ స్కూళ్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

పెండింగ్ టీచర్ పోస్టుల ఫలితాలు వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 28 (నమస్తే తెలంగాణ): పాఠశాల విద్యాశాఖలో పెండింగ్‌లో ఉన్న టీచర్ పోస్టుల ఫలితాలను టీఎస్‌పీఎస్సీ విడుదల చేసింది. కోర్టు కేసుల వల్ల చాలాకాలంగా నిలిచిపోయిన స్కూల్ అసిస్టెంట్, సోషల్ స్టడీస్ (తెలుగు మీడియం) ఉద్యోగాలకు ఐదుగురు అభ్యర్థులు ఎంపికైనట్టు టీఎస్‌పీఎస్సీ అధికారులు తెలిపారు. కోర్టులో ఉన్న కేసులు క్లియర్ కావడంతో ఈ నిర్ణయం తీసుకొన్నారు. ముగ్గురు ఎస్జీటీ తెలుగు మీడియం అభ్యర్థులను కూడా ఎంపిక చేసినట్టు వెల్లడించారు. ఫలితాలను టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్టు పేర్కొన్నారు. విద్యాశాఖలో స్కూల్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి 2017లో నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే.

నిమిషం నిబంధన..

పరీక్ష రాయని విద్యార్థులు

నాగర్‌కర్నూల్ పరీక్షా కేంద్రంలో ఓ విద్యార్థినికి అస్వస్థత

సిద్దిపేట/నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 28: ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల హాజరుకు సంబంధించి అధికారులు నిమిషం నిబంధన అమలు చేయడంతో.. బుధవారం ప్రారంభమైన ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షను ఇద్దరు విద్యార్థులు రాయలేకపోయారు. సిద్దిపేట జిల్లాలో తొలిరోజు 11,039 మంది విద్యార్థులకుగానూ 10,328 మంది పరీక్షకు హాజరయ్యారు. సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రానికి ఇద్దరు విద్యార్థులు 10 నిమిషాలు ఆలస్యంగా వచ్చారు. దీంతో ఆ విద్యార్థులను అధికారులు లోపలికి అనుమతించలేదు. చేసేది లేక విద్యార్థులు నిరాశతో వెనుదిరిగారు. కాగా.. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో ఓ విద్యార్థిని స్వల్ప అస్వస్థతకు గురైంది. బిజినేపల్లి మండలం సల్కర్‌పేట గ్రామానికి చెందిన మల్లీశ్వరి ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష రాసేందుకు తనకు కేటాయించిన బాలుర కళాశాలకు చేరుకున్నది. పరీక్షా హాల్‌లోకి వెళ్లిన కొద్దిసేపటికే కడుపునొప్పితో బాధపడుతున్నది. దీనిని గుర్తించిన ఇన్విజిలేటర్లు అంబులెన్స్‌లో జిల్లా జనరల్ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స అనంతరం తిరిగి పరీక్షా హాల్‌లోకి అనుమతించారు.

11,062 టీచర్ పోస్టులకు డీఎస్సీ

I తరువాయి...

అవకాశం ఉన్నది. మొత్తం 10 రోజుల పాటు ఈ పరీక్షలు జరుగుతాయి. ఒకే అభ్యర్థి సెకండరీ గ్రేడ్ టీచర్, స్కూల్ అసిస్టెంట్ పోస్టులతో పాటు స్కూల్ అసిస్టెంట్‌లో గణితం, ఫిజిక్స్ వంటి వివిధ సబ్జెక్టులకు పోటీపడనున్న నేపథ్యంలో పరీక్షలను వేర్వేరు తేదీల్లో నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు.

డీఎస్సీ పోస్టుల వారీగా వివరాలు

ఎస్జీటీ	6,508
ఎస్ఏ	2,629
ఎల్పీ	727
పీఈటీ	182
ఎస్ఈటీ	1,016(ఎస్ఏ—220, ఎస్జీటీ—796
మొత్తం	11,062

పాత డీఎస్సీ నోటిఫికేషన్ రద్దు

రాష్ట్రంలో గత ఏడాది 5,089 టీచర్ల భర్తీకి జారీ చేసిన పాత డీఎస్సీ నోటిఫికేషన్‌ను రద్దు చేస్తున్నట్టు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ తెలిపారు. ఈ మేరకు బుధవారం అధికారిక ప్రకటన విడుదల చేశారు.

టీవర్క్స్‌ను సందర్శించిన సెంటర్ ఫర్ ఫోర్త్ (4) ఇండస్ట్రియల్ రివల్యూషన్ (సీ4ఐఆర్) మేనేజింగ్ డైరెక్టర్ జెర్మీ జుర్‌జెన్స్, ప్రతినిధులు.

సీ4ఐఆర్ ప్రతినిధుల బృందం టీ వర్క్స్ సందర్శన

హైదరాబాద్ సిటీబ్యూరో, ఫిబ్రవరి 28 (నమస్తే తెలంగాణ): సెంటర్ ఫర్ ఫోర్త్(4) ఇండస్ట్రియల్ రివల్యూషన్ (సీ4ఐఆర్) సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జెర్మీ జుర్‌జెన్స్‌తో కూడిన ప్రతినిధుల బృందం బుధవారం టీ వర్క్స్‌ను సందర్శించింది. గత కేసీఆర్ ప్రభుత్వం దేశంలోనే మొట్టమొదటిసారిగా ప్రతిష్ఠాత్మక టీ వర్క్స్‌ను ఏర్పాటు చేసింది. తయారీ రంగంలో సరికొత్త ఆలోచనలతో వస్తువుల రూపకల్పన చేసేందుకు ఏర్పాటుచేసిన టీవర్క్స్‌లోని అన్ని విభాగాలను ప్రతినిధుల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా బృందం సభ్యులకు ఐటీ శాఖ పరిధిలోని ఎమర్జింగ్ టెక్నాలజీస్ వింగ్ ఓఎస్డీ రమాదేవి టీ వర్క్స్ పనితీరును, అందులో ఔత్సాహిక వ్యాపారవేత్తలను కల్పించిన మౌలిక వసతులను వివరించారు. ముఖ్యంగా పారిశ్రామిక రంగానికి సంబంధించిన సరికొత్త ఆవిష్కరణలు చేసేందుకు టీ వర్క్స్ వేదిక మారిందని, వస్తువుల నమూనాల తయారీకి అన్ని రకాల సహాయ సహకారాలు ఇక్కడ ప్రభుత్వం తరపున అందిస్తున్నామని వారికి తెలిపారు. టీవర్క్స్‌ను సందర్శించిన వారిలో సెంటర్ ఫర్ ఫోర్త్ (4) ఇండస్ట్రియల్ రివల్యూషన్ (సీ4ఐఆర్) ముఖ్య సలహాదారు జే సత్యనారాయణ, సీ4ఐఆర్ ఇండియా ప్రతినిధి పురుషోత్తం కౌశిక్, వరల్డ్ ఎకనామిక్ ఫోరం ప్రతినిధులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను నమ్మి నిరుద్యోగులు మోసపోయారు

- మెగా డీఎస్సీ అని చెప్పి ఇప్పుడు మాట మారుస్తారా?
- 26 వేల టీచర్ పోస్టులు ఒకేసారి భర్తీ చేయాల్సిందే
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య

ముషీరాబాద్, ఫిబ్రవరి 28: మెగా డీఎస్సీ వేసి ఒకేసారి పెద్ద ఎత్తున ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఎన్నికల ముందు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు మాట మార్చి నిరుద్యోగులను మోసం చేస్తున్నదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆరోపించారు. నిరుద్యోగులు కాంగ్రెస్‌ను నమ్మి మోసపోయామని భావిస్తున్నారని, 26 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాల్సి ఉండగా ఐదు వేలు, పది వేల ఉద్యోగాలంటూ మోసపూరిత నాటకానికి తీస్తున్నారని మండిపడ్డారు. బుధవారం విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కృష్ణయ్య మాట్లాడారు. నిరుద్యోగులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న కొంతమంది విద్యాశాఖాధికారుల మాటలు నమ్మి ప్రభుత్వం గుడ్డిగా ముందుకు వెళ్తున్నదని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే టెట్ నిర్వహించి, పూర్తిస్థాయిలో టీచర్ ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు. బీసీ నేత ప్రధానిగా ఉన్నా వెనుకబడిన వర్గాలకు అన్ని రంగాల్లో తీరని అన్యాయం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. జనాభా ప్రాతిపదిన బీసీ రిజర్వేషన్లు, సమానవాటా కోసం దశాబ్దాలుగా పోరాటం జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం సమస్యను పరిష్కరించకుండా మోసం చేస్తున్నదని మండిపడ్డారు. 60 శాతం బీసీలు పేదరికంలో మగ్గుతుంటే 'వికసిత భారత్' అంటూ ఊదరగొడుతున్నారని తూర్పారబట్టారు. బీసీలకు అన్ని రంగాల్లో సమాన వాటా, చట్టసభల్లో, విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు, కులగణన చేపడతామని అన్ని పార్టీలు వచ్చే ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపర్చాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీసీ సంఘం నేతలు నీల వెంకటేశ్, లాల్‌కృష్ణ, రాజ్‌కుమార్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

6 నదులకు బేసిన్ మేనేజ్‌మెంట్ ప్లాన్లు

- ఐఐటీలు, ఎన్ఐటీలకు రూపకల్పన బాధ్యతలు
- ఐఐటీ హైదరాబాద్, నీరి నాగపూర్‌లకు గోదావరి
- ఎన్ఐటీ వరంగల్, ఎన్ఐటీ సూరత్కల్‌కు కృష్ణా

హైదరాబాద్, ఫిబ్రవరి 28 (నమస్తే తెలంగాణ): దేశంలోని 6 ముఖ్యమైన నదుల పరివాహక ప్రాంతాల నిర్వహణకు పటిష్ట ప్రణాళికలను రూపొందించాలని కేంద్ర జల్‌శక్తి శాఖ నిర్ణయించింది. ఆ బాధ్యతలను ఐఐటీలు, ఎన్ఐటీలకు అప్పగించింది. గోదావరి రివర్ బేసిన్ మేనేజ్‌మెంట్ ప్లాన్ రూపకల్పన బాధ్యతలను ఐఐటీ హైదరాబాద్, నీరి నాగపూర్.. కృష్ణా రివర్ బేసిన్ మేనేజ్‌మెంట్ ప్లాన్ రూపకల్పన బాధ్యతలను వరంగల్, సూరత్కల్ ఎన్ఐటీలకు అప్పగించింది. మహానది బేసిన్ మేనేజ్‌మెంట్ ప్లాన్ బాధ్యతలను రాయ్‌పూర్, రూర్కేలా ఐఐటీలకు.. నర్మదా రివర్ బేసిన్ మేనేజ్‌మెంట్ ప్లాన్ బాధ్యతలను ఇండోర్, గాంధీనగర్ ఐఐటీలకు.. కావేరీ రివర్ బేసిన్ మేనేజ్‌మెంట్ ప్లాన్ బాధ్యతలను బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, తిరుచ్చి ఎన్ఐటీకి.. పెరియార్ రివర్ బేసిన్ మేనేజ్‌మెంట్ ప్లాన్ బాధ్యతలను ఐఐటీ పాలక్కడ్, ఎన్ఐటీ కాలికట్‌కు అప్పగించింది. దీంతో ఆ విద్యాసంస్థలు తగిన ప్రణాళికలను రూపొందించి కేంద్ర జల్‌శక్తి శాఖకు అందజేయనున్నాయి. దేశంలోనే అతిపెద్దదైన గంగానది బేసిన్ మేనేజ్‌మెంట్ ప్లాన్ రూపకల్పన బాధ్యతలను గతంలో 7 ఐఐటీలకు అప్పగించారు. వాటిలో ప్రధాన భాగస్వామిగా ఉన్న ఐఐటీ కాన్పూర్ తమ విద్యాసంస్థలో ప్రత్యేకంగా సెంటర్ ఫర్ గంగా రివర్ బేసిన్ మేనేజ్‌మెంట్ స్టడీస్‌ను నెలకొల్పింది.

డీఎల్ అభ్యర్థుల తుది జాబితా విడుదల

హైదరాబాద్, ఫిబ్రవరి 28 (నమస్తే తెలంగాణ): గురుకుల డిగ్రీ కాలేజీ లెక్చరర్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల తుది జాబితాను తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ రిక్రూట్‌మెంట్ బోర్డు (ట్రిబ్) విడుదల చేసింది. సబ్జెక్టుల వారీగా ఎంపికైన అభ్యర్థుల హాల్ టికెట్ల నంబర్లను ట్రిబ్ సైట్‌లో పొందుపర్చినట్టు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నది. ఇటీవలే డీఎల్, జేఎల్ పోస్టులకు 1:2 పద్ధతిలో అభ్యర్థుల మెరిట్ జాబితాను ట్రిబ్ విడుదల చేసింది. డెమోలను నిర్వహించడంతోపాటు సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌ను పూర్తి చేసింది. ఇందుకు సంబంధించి తాజాగా డీఎల్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల తుది జాబితాను తాజాగా విడుదల చేసింది. సబ్జెక్టుల వారీగా 642 మంది అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. జేఎల్ పోస్టులకు, దివ్యాంగులకు కేటాయించిన పోస్టులకు సంబంధించిన జాబితాను త్వరలోనే విడుదల చేసేందుకు కసరత్తు చేస్తున్నది.

ఎన్‌సీటీఈ నిబంధనల మేరకే గురుకుల ఎంపికలు

హైదరాబాద్, ఫిబ్రవరి 28 (నమస్తే తెలంగాణ): నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్‌సీటీఈ) నిబంధనల మేరకు గురుకుల పోస్టులకు సంబంధించి అభ్యర్థుల నియామకం కొనసాగుతున్నదని తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ రిక్రూట్‌మెంట్ బోర్డు (ట్రిబ్) ఉన్నతాధికారులు వెల్లడించారు. ఎవరూ అపోహలు పెట్టుకోవద్దని స్పష్టం చేశారు. ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్ పోస్టుల భర్తీకి ట్రిబ్ ఇటీవల 1:2 మెరిట్ జాబితాను విడుదల చేసి అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌ను ప్రారంభించింది. అందుకు సంబంధించి పలు సబ్జెక్టుల అభ్యర్థుల ఎంపికకు ధ్రువపత్రాల పరిశీలన బుధవారం సైతం కొనసాగింది. ఈ సందర్భంగా బంజారా హిల్స్‌లోని ఆదివాసీ భవన్ వద్ద సర్టిఫికెట్ వెరిఫికేషన్ సందర్భంగా పలువురు అభ్యర్థులు ఆందోళనకు దిగారు. మెరిట్ ప్రకారం 1:2 జాబితాలో ఉన్నప్పటికీ అర్హతలు లేవంటూ తిరస్కరిస్తున్నారని మండిపడ్డారు.

15 వేలు దాటిన ఎప్‌సెట్ దరఖాస్తులు

హైదరాబాద్, ఫిబ్రవరి 28 (నమస్తే తెలంగాణ): ఇంజినీరింగ్, ఫార్మసీ, బీఎస్సీ నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీఎస్ ఎప్‌సెట్‌కు దరఖాస్తులు చాలా మందకొడిగా వస్తున్నాయి. బుధవారం నాటికి మొత్తం 15,355 దరఖాస్తులు వచ్చినట్టు కన్వీనర్ ప్రొఫెసర్ డీన్‌కుమార్ తెలిపారు. ఇంజినీరింగ్‌కు 9,714, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీకి 5,631 దరఖాస్తులు వచ్చినట్టు వివరించారు.

BLOCKBUSTER ENTERTAINER
2వ వారం
ఊరు పేరు భైరవకోన
సుదర్శన్ 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
SVC శ్రీలక్ష్మీ & ఇంద్రనాగేంద్ర - కర్నన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30
SVC సంగీత - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
ప్రసాద్స్ ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 2.30,10.30PM
పీవీఆర్ ఆర్.కె - బంజారాహిల్స్ 2.00PM
పీవీఆర్ పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.05,10.30PM
పీవీఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.00,11.00
పీవీఆర్ నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి 10.10,7.50,11.00
పీవీఆర్ గలేరియా - పంజాగుట్ట 11.05,8.00PM
పీవీఆర్ పీవీఆర్ - ఎర్రమంజిల్ 11.00,11.00PM
పీవీఆర్ పీవీఆర్ - మూసారంబాగ్ 11.45,11.00PM
పీవీఆర్ ప్రెస్టిజ్ ప్రైమ్ - గచ్చిబౌలి 2.00PM
పీవీఆర్ బికాన్ - హైటెక్ సిటీ 11.20,7.50PM
పీవీఆర్ ATRIUM మాల్ -గచ్చిబౌలి 11.20,10.30
పీవీఆర్ ఎస్2 ఎ/సి - మల్లాపూర్ 7.40PM
సినీపోలిస్ లులు మాల్ - కూకట్‌పల్లి 4.30PM
సినీపోలిస్ CCPL - మల్కాజ్‌గిరి 4.30PM
సినీపోలిస్ డి.ఎస్.ఎల్. - ఉప్పల్ 12.00,10.40PM
సినీపోలిస్ మంత్రామాల్ - అత్తాపూర్ 12.00,7.00PM
సినీపోలిస్ సుధ - శాలిబండ 4.25PM
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 7.50PM
మీరజ్ సినిమాస్ - ఐడిఎల్ 4.50PM
మీరజ్ సినిమాస్ - చందానగర్ 4.50PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.40PM
లక్ష్మీనరసింహ - మియాపూర్ 1.40PM
- అమీర్‌పేట్ 1.45,7.40,10.20
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
తాళ్కూరి - ఇ.సి.బి.ఎల్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
భూజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
సంపూర్ణ - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
సినీమ్యాక్స్ 70 ఎ/సి - మెదక్
ఏషియన్ వెంకటేశ్వర - సిద్దిపేట్
పటేల్ - సంగారెడ్డి
ఏషియన్ మోహన్ -